ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 43.

శ్రీరామచంద్ర.

నీతిముక్తావళి.

(ప్రథమభాగము)

శ్రీమదాంధ్రమహాభారతమునుండియు
భర్తృహరినీతిశతకమునుండియు
ఏర్చికూర్పఁబడినది.

నాల్గవకూర్పు

కాకినాడ.

సుజనరంజనీ ముద్రాశాలలో
ముద్రింపఁబడినది.

1923

దీనివెల 0—6—0

వి ష య సూ చి క.

మాతృభక్తి.

ఆ. బాలుఁడైనఁగొడుకు ♦ ప్రౌఢుఁడైనను వృద్ధుఁ
డైననొక్కవిధమ ♦ యర్మిలియును
నరయుభరముఁదల్లి ♦ కాపదార్థంబు జ
గంబుకలిమికెల్లఁ ♦ గారణంబు.

ఆ. క్షుద్రజంతువులకు ♦ గురులకు నెమ్మెయిఁ
దలఁపనొక్కరూప ♦ తల్లివలయు
నూఱడిల్లఁగలదె ♦ యొండుచోటుల సువ
స్తువు నివాసమైన ♦ చోటఁగాక.

క. అప్పుడ యసమర్థుండగు
నప్పుడ దుఃఖయగు శూన్య ♦ మైతోఁచు జగం
బప్పుడ మాతృవియోగం
బెప్పుడు వాటిల్లె నపుడ ♦ యెంతయుఁ దూలున్.

క. కలవాఁడు లేనివాఁడు స
బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ♦ ప్రౌఢుండనఁగా
వలదెవ్వరికైన జనని
కలిమియ యత్యంతసౌఖ్య ♦ కరమైయుండున్.

పితృభక్తి.

క. జనకుఁడు, దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవ ♦ మునుగావున నా
తనికిఁ బ్రియంబగు పని సే
సిన దేవతలెల్లఁ బ్రీతిఁ ♦ జెందుట గల్గున్.

గురుభక్తి.

క. గురుభక్తి కళారత్నా
కరతరణము శిష్యజీవి ♦ కావరణంబున్
గురుభక్తిగలుగువారల
కరుదే సకలార్థసిద్ధి ♦ యగుటధరిత్రిన్.

గురుజనభక్తి.

సీ. విను తల్లియును దండ్రి ♦ యును గురుండును సేవ
నీయులు సద్భక్తి ♦ నిత్యనిరతి
వారలఁ గొలుచుచు ♦ వారెద్ది సెప్పిన
నది యాచరించుట ♦ యధికధర్మ
మాగమత్రయమును ♦ నగ్నిత్రయంబు లో
కత్రయంబును దేవ ♦ తాత్రయంబు
ననువస్తువులువార ♦ లందును జనని గా
రవమున నెక్కుడు ♦ రాజవర్య!

తే. యీజగంబున దివమునం • బూజవడయు
మాతృభక్తుండు • పితృభక్తమానసుండు
నట్లయవ్యయానంద సం • ప్రాపణంబు
గురుపదాబ్జసమారాధ • కుండుఁగాంచు.

రాజభక్తి.

సీ. దర్శనీయంబైన • దైవంబు భూపాలుఁ
డిహము వెలింగించు • నినుఁడు విభుఁడు
చనవునఁబోషించు • జనకుండు నృపమౌళి
తమిమీరనలరించు • తల్లిప్రభువు
గుణదోషములఁదెల్పు • గురుఁడు మహీంద్రుండు
హితముఁదెల్పెడి పురో • హితుఁడురాజు
మేలొనఁగూర్చు స • న్మిత్రుఁ డుర్వీశుండు
తలఁపులనీడేర్చు • దాతనృపతి

తే. మహితమహిమాయుతుండు ప్రే • మప్రపూర్ణుఁ
డనుపమజ్ఞానసంపన్నుఁ • డాత్త సుస్వ
భావకలితుండునగు నర • పాలుఁడెగద
యవనిజనులకు నన్నియు • నైనవాఁడు !

క. క్రోఁతియె యయ్యు మారుతి య
కుంఠితవిక్రముఁడై యపారవి

ఖ్యాతపయోనిధిం గడవఁ
గల్గెను, సూతుఁడెయయ్యెఁగర్ణుఁడా
నీ ఖ్యాతచరిత్రుఁడై నృపతి
సేవితుఁడయ్యె; దలంచిచూడఁగా
నాతతరాజభక్తులకు
నందఁగరాని యభీష్టముండునే ?

సీ. శ్రీమద్వసుంధరా ♦ స్థితజనోన్నతిఁగూర్చు
ప్రథితప్రభాశక్తి ♦ రాజభక్తి
ధర్మార్థకామము ♦ క్తాచయంబు లొసంగు
రమణీయతరశక్తి ♦ రాజభక్తి
సంతత సన్మార్గ ♦ సరణిఁబ్రబోధించు
ప్రాంచదాగమసూక్తి ♦ రాజభక్తి
అనవద్యభువనయా ♦ త్రానందముఘటించు
రమ్యనౌకాయుక్తి ♦ రాజభక్తి

తే. సకలభూమండలికిని బ్ర ♦ శాంతమైన
తేజమిడునద్భుతవ్యక్తి ♦ రాజభక్తి
అఖిలజనులకనంతసౌ ♦ ఖ్యంబునిచ్చు
రాజతామృతభుక్తి శ్రీ ♦ రాజభక్తి.

మూర్ఖపద్ధతి.

క. తెలియనిమనుజుని సుఖముగఁ
దెలుపందగు సుఖతరముగఁ ♦ దెలుపఁగవచ్చుం
దెలిసినవానిం దెలిసియుఁ
దెలియని నరుఁ దెల్ప బ్రహ్మ ♦ దేవునివశమే ?

చ. మకరముఖాంతరస్థమగు
మానికముం బెకలింపవచ్చుఁ బా
యక చలదూర్మికానికర
మైన మహోదధిదాఁటవచ్చు మ
స్తకమునఁ బూవుదండవలె
సర్పమునైన ధరింపవచ్చు మ
చ్చికఘటియింపమూర్ఖజన
చిత్తముఁదెల్ప నసాధ్యమేరికిన్.

తే. తివిరి యిసుమునఁ దైలంబుఁ ♦ దీయవచ్చుఁ
దవిలి మృగతృష్ణలోనీరుఁ ♦ ద్రావవచ్చుఁ
దిరిగికుందేటికొమ్ము సా ♦ ధింపవచ్చుఁ
జేరిమూర్ఖులమనస్సు రం ♦ జింపరాదు.

చ. తెలివియొకింత లేనియెడఁ
దృప్తుఁడనైకరిభంగి సర్వముం
దెలిసితినంచుగర్వితమ
తిన్ విహరించితిఁ దొల్లి యిప్పుడు

౧/౩

నీ తి ము క్తా వ ళి.

జ్వాలమతులైన పండితుల
సన్నిధి నించుక బోధశాలినై
తెలియని వాఁడనై మెలఁగి
తిం గతమయ్యె నితాంతగర్వమున్.

వి ద్వ త్ప ద్ధ తి.

చ. సకలకలావిభూషితులు
శబ్దవిదుల్ నయతత్వబోధకుల్
ప్రకటకవీంద్రు లేన్నృపతి
పజ్జను నిర్ధనులై చరింతు రా
వికృతపుజాడ్య మాదొరది
విత్తములేకయ వారు పూజ్యు లం
ధకజనదూషితంబులు ఘ
నంబులుగావె యమూల్యరత్నముల్

ఉ. హర్తకుఁగాదుగోచర మ
హర్నిశమున్ సుఖపుష్టి సేయు స
త్కీర్తిఘటించు విద్యయను
దివ్యధనం బఖిలార్థికోటికిన్.
బూర్తిగ నిచ్చినం బెఱుఁగుఁ
బోదు యుగాంతపువేళ నైన భూ

భర్తలు తద్ధనాధికుల
పట్టున గర్వము మానుటొప్పగున్.

తే. ప్రభులు పండితులగువారి • వలన గర్వ
కలన మానుఁడు, వారు మీ • కలిమి తృణము
లీలఁ బోలింపలేమి; మృ • ణాళగుణము
భూరిమదవారణములకు • వారణంబె !

చ. వనజభవుండు గోపమున
వాహనమైన మరాళభర్తకున్
వనజవనీవిహార కల
నంబు దొలంగఁగఁ జేయుఁగాని హం
భనమున దుగ్ధజీవన వి
భాగవిధాననిరూఢనైపుణీ
జనితమహాయశోవిభవ
సారము హంసకు మాన్పఁజాలునే.

ఉ. భూషలుగావు మర్త్యులకు
భూరిమయాంగద తారహారముల్
భూషితకేశపాశమృదు
పుష్పసుగంధజలాభిషేకముల్
భూషలుగావు పూరుషుని
భూషితుఁ జేయు పవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము

భూషణముల్ నశియించు నన్నియున్.

ఉ. విద్యనిగూఢగుప్తమగు
విత్తము రూపము పూరుషాళికిన్
విద్యయశస్సు భోగకరి
విద్య గురుండు విదేశబంధుఁడున్
విద్యవిశిష్టదైవతము
విద్యకుసాటి ధనంబు లేదిలన్
విద్య నృపాలపూజితము
విద్యనెఱుంగనివాఁడు మర్త్యుఁడే.

చ. క్షమ కవచంబు క్రోధ మది
శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి
త్రముదగుమందు దుర్జనులు
దారుణపన్నగముల్ సువిద్యవి
త్త ముచితలజ్జ భూషణ ము
దాత్తకవిత్వము రాజ్య మీక్షమా
ప్రముఖపదార్థముల్ గలుగు
పట్టునఁ దత్కవచాదులేటికిన్.

తే. సత్యసూక్తిఘటించు ధీ ♦ జడిమమాన్చు
గౌరవమొసంగు జనులకుఁ ♦ గలుషమడఁచుఁ
గీర్తి బ్రకటించు జిత్తవి ♦ స్ఫూర్తిఁజేయు
సాధుసంగంబు సకలార్థ ♦ సాధనంబు.

మానశౌర్యపద్ధతి.

తే. ప్రాణిలోకంబుసంసార ♦ పతితమగుట
వసుధపై గిట్టిపుట్టని ♦ వాఁడుగలఁడె
వానిజన్మంబు సఫల మె ♦ వ్వానివలన
వంశమధికోన్నతి వహించి ♦ వన్నెకెక్కు.

తే. కుసుమగుచ్ఛంబునకుఁబోలెఁ ♦ బొసఁగుశౌర్య
మానవంతునకివి రెండు ♦ మహితగతులు
సకలజనమస్తకప్రదే ♦ శములనైన
వనమునందైన జీర్ణభా ♦ వంబుగనుట.

మ. భువనశ్రేణివహించు శేషుఁడు ఫణా
భోగంబుపై సంతతం
బవలీలన్ భరియించుఁ బృష్ఠమునఁ గూ
ర్మాధీశ్వరుండాతనిన్
ధవళక్రోడవశాత్ముఁ జేయునతనిన్
వారాశి యక్రాంతిచే
నవురా ! ధీరచరిత్రసంపద లసం
ఖ్యాతప్రభావోన్నతుల్.

తే. అర్కకాంత మచేతనం ♦ బయ్యు సవితృ
పాదములు సోఁకినంతనే ♦ ప్రజ్వరిల్లుఁ
గాన నభిమానవంతుఁడెం ♦ దైన శత్రు
కృతతిరస్కారమెట్లు స ♦ హింపనేర్చు.

అర్థపద్ధతి.

క. ఏనరునకు విత్తముగల
దానరుఁడు కులీనుఁడధికుఁ • డార్యుఁడతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి
నానాగుణగణము కాంచ • నంబుననిలుచున్.

మ. యతిసంగంబున బాలుఁడాదరముచే
జ్యాభర్త దుర్మంత్రిచే
ప్రతిహానిన్ ద్విజుఁ డన్వయంబు ఖలుచేఁ
గ్రూరాప్తిచే శీలము
ద్ధతిచే మిత్రత చూపులేమిఁ గృషి మ
ద్యప్రాప్తిచే సిగ్గు దు
ర్మతిచే సంపదలున్ నశించుఁ జెడు న
ర్థంబుల్ ప్రమాదంబునన్.

క. దానము భోగము నాశము
పూనికతో మూఁడుగతులు • భువి ధనమునకున్
దానము భోగము నెఱుఁగని
దీనుని ధనమునకుగతి దృ • తీయమె పొసఁగున్.

తే. ధరణి ధేనువుఁ బిదుకంగఁ • దలఁచితేని
జనులఁబోషింపు మధిప వ • త్సములమాడ్కి
జనులుపోషింపఁబడుచుండ • జగతి కల్ప
లత తెఱంగున సకలఫ • లంబు లొసఁగు.

దు ర్జ న ప ద్ధ తి

తే. విద్యచే భూషితుండయి ♦ వెలయుచున్నఁ
దొడరివర్జింపనగుఁజుమీ ♦ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ♦ శస్తమ స్త
కంబయిన పన్నగము భయం ♦ కరముగాదె.

శా. హ్రీరమ్యుం జడుఁగాఁగ సువ్రతుని మా
యింగా శుచిం దంభిఁగా
శూరున్ నిర్దయుఁగా మునిన్ విమతిఁగా
శ్రోత్రప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిగా
సద్వక్త వాచాలుఁగా
గ్రూరుం డెన్ని సుధీగుణంబు దురితా
రూఢంబు జేయుంగదా!

తే. మొదటఁజూచినఁ గడు గొప్ప ♦ పిదపఁ గుఱుచ
యౌచుఁ గొంచెము తర్వాత ♦ నధికమగుచుఁ
దనరుదినపూర్వపరభాగ ♦ జనితమయిన
ఛాయపోలికఁ గుజన స ♦ జ్జనులమైత్రి.

తే. కసవుచే, నీటిచే, మోద ♦ కలనచేత
బ్రతుకు మృగ మీన సజ్జన ♦ ప్రకరమునకు
శబర కైవ ర్తసూచక ♦ జనులు జగతిఁ
గారణములేనిపగవారు ♦ గారె తలఁప.

సు జ న ప ద్ధ తి

ఉ. ఆపదలందు ధైర్యగుణ
మంచితసంపదలందుఁ దాల్మియున్
భూపసభాంతరాళమునఁ
బుష్కలవాక్చతురత్వ మాజి బా
హాపటు సక్తియున్ యశము
నందనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతి
సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

చ. కరమున నిత్యదానము ము
ఖంబున సూనృతవాణి యాదలం
గురుచరణాభివాదన ము
కుంఠితవీర్యము దోర్యుగంబునన్
వరహృదయంబునన్ విశద
వర్తన మంచితవిద్య వీనులన్
సురుచిరభూషణంబు లివి
శూరులకున్ సిరిలేనియప్పుడున్.

తే. సంపదలుగల్గుతఱి మహా • జనులహృదయ
మభినవోత్పలకోమలం • బగుచు వెలయు
నాపదలు వొందునపుడు మ • హామహీధ
రాశ్మసంఘాతకర్కశం • బై తనర్చు.

మ. అసమానప్రియనీతివర్తనము ప్రా
ణాంతంబునందున్ మలీ
మస మగ్రాహ్య మదుష్టయాచన మసత్
ప్రత్యర్థనాభావమున్
వ్యసనావాప్తిని ధైర్యముం బుధజనా
త్యంతానుకూలత్వ మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహో
ర్యశ్రేణికిం దెల్పెనో !

ఉ. నీరము తప్తలోహమున
నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళి
నీదళసంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మ
ణిత్వముగాంచు సమంచితప్రభం
బౌరుషవృత్తు లిట్లధమ
మధ్యము నుత్తముఁ గొల్చువారికిన్.

చ. నతులగుచున్ మహోన్నతిఁ ద
నర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతిబ్రకటించుచుం బరజ
నప్రియకార్యసమర్థతన్ సమం
చితనిజకార్యసంగ్రహముఁ

జేయుచు నిష్ఠురవాదులన్ క్షమా
ధృతినిరసించుచుం బరఁగు
ధీరులుపుణ్యులుగారె యేరికిన్.

పరోపకారపద్ధతి.

గీ. తరువు లతిరసఫలభార • గురుతఁగాంచు
నింగి వ్రేలుచు నమృత మొ • సంగు మేఘుఁ
డుద్ధతులుగారు బుధులు స • మృద్ధిచేత
జగతి నుపకర్తలకు నిది • సహజగుణము.

గీ అమరుఁ జెవి శాస్త్రమునఁ గుండ • లమునఁగాదు
వలయమున నొప్ప దీవిచే • వెలయుఁ బాణి
యురుదయాఢ్యుల మేను ప • రోపకార
కలనరాణించు గంధంబు • వలనఁగాదు.

తే ద్యుమణి పద్మాకరము విక • చముగఁ జేయుఁ
గుముదహర్షంబుఁ గావించు • నమృతసూతి
యర్థితుఁడు గాక జలమిచ్చు • నంబుధరుఁడు
సజ్జనులు గారె పరహితా • చరణమతులు.

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరా
ర్థప్రాపకుల్ సజ్జనుల్
దమకార్యంబుఘటించుచున్ బరహితా
ర్థవ్యాపృతుల్ మధ్యముల్

దమకై యన్యహితార్థఘాతుకజనుల్
దైత్యుల్ వృథాన్యార్థభం
గముగావించెడువార లెవ్వరో యెఱుం
గన్ శక్యమేయేరికిన్.

తే. అఘమువలనమఱల్చు హి • తార్థకలితుఁ
జేయు గోప్యంబు దాఁచుఁ బో • షించుగుణము
విడువఁ డాపన్ను లేవడి • వేళనిచ్చు
మిత్రుఁ డీలక్షణంబుల • మెలఁగుచుండు.

ఉ. క్షీరము మున్ను నీటికొస
గెన్ స్వగుణంబులు దన్ను జేరుటన్
క్షీరము దప్తమౌటఁ గని
చిచ్చుఱికెన్ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁగని
వహ్నిఁ జొరంజనె దుగ్ధ మంతలో
నీరముఁగూడి శాంతమగు
నిల్చు మహాత్ములమైత్రి యీగతిన్.

శా. ఆశాసంహారణంబు నోర్మియు మద
త్యాగంబు దుర్దోషవాం
ఛాశూన్యత్వము సత్యమున్ బుధనుతా
చారంబు సత్సేవయున్
వైశద్యంబును శత్రులాలనము మా

న్యప్రీతియుం బ్రశ్రయ
శ్రీశాలిత్వము దీనులందుఁ గృపయుక్
శిష్టాళికిఁ ధర్మముల్.

చ. హృదయవచశ్శరీరముల
నెంతయుఁ బుణ్యసుధాప్రపూర్ణులై
ముదము బహూపకారముల
మూఁడుజగంబులకొన్ ఘటించుచున్
వదలక సాధుసద్గుణల
వంబులుగొండలు సేసి మెచ్చుచున్
మదిని వికాసయుక్తులగు
మాన్యులుగొందఱు వెల్గు రిద్ధరన్.

ధై ర్య ప ద్ధ తి.

తే. తనిసిరే వేల్పు లుదధి ర ♦ త్నముల చేత
వెఱచిరే ఘోరకాకోల ♦ విషముచేత
విడిచిరే యత్న మమృతంబు ♦ పొడముదనుక
నిశ్చితార్థంబు వదలరు ♦ నిపుణమతులు.

శా. ఆరంభింపరు నీచమానవులు వి
ఘ్నాయాససంత్రస్తులై
యారంభించి పరిత్యజింతు రురువి
ఘ్నాయత్తులై మధ్యముల్

ధీరుల్ విఘ్నవిహన్యమానులగుచున్
ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరుసుమీ
ప్రజ్ఞానిధుల్ గావునన్.

మ. ఒకచో నేలనుబవ్వళించు, నొకచో
నొప్పారుఁ బూసెజ్జపై
నొకచో శాకములారగించు నొకచో
నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంతధరించు నొక్కొకతఱిన్
యోగ్యాంబరశ్రేణి తె
క్కొకరానీయఁడు కార్యసాధకుఁడు దుః
ఖంబున్ సుఖంబున్ మదిన్.

శా. నీతిప్రౌఢవిహారులైన నిపుణుల్
నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతింజెందినసంపదల్ నిలువనీ
గాఢంబుగా సాఁగనీ
ఘాతంబప్పుడ పొందనీ నియతిమై
కానీయుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబుదప్పరుగదా
నిత్యంబు ధీరోత్తముల్.

గీ. నియతిచేతఁగదర్థితుం • డయినధైర్య
పరునిధైర్యగుణంబు మా • న్పంగఁదరమె ?

క్రిందు నేయంగఁబడినట్టి ♦ కృష్ణపక్షుని
కీలలెంతైన మీఁదుగాఁ ♦ గెరలుఁగాదె ?

చ. గురుతరపర్వతాగ్రమున
నుండి దృఢంబగు ఱాతిమీఁద స
త్వరముగఁ ద్రెళ్ళి కాయము హ
తంబుగఁ జేయుట మేలు, గాలిమే
పరిదారవార్తఁ గేలిడుట
బాగు, హుతాశనమధ్యపాతమున్
వరమగుఁ జారుశీలగుణ
వర్జన మర్హముగాదు చూడఁగన్.

చ. అతనికి వార్ధి కుల్యయగు
నగ్ని జలంబగు మేరుశైల మం
చితశిలలీల నుండు మదసింహము
జింక తెఱంగుఁ దాల్పుఁ గో
పిత ఫణి పూలదండయగు
భీష్మవిషంబు సుధారసంబగున్
శ్రుతిజనసమ్మతంబగు సు
శీలమదెవ్వనియందు శోభిలున్.

తే. ఖండితంబయ్యె భూజంబు ♦ వెండి మొలుచు
క్షీణుఁడయ్యును నభివృద్ధిఁ ♦ జెందు సోముఁ
డివ్విధమున విచారించి ♦ యెదలఁ దెగిన
జనములకుఁ దాపమొందరు ♦ సాధుజనులు.

ఉ. జానుగ భూతికిం దొడవు
సజ్జనభావము శౌర్యలక్ష్మికిన్
మానము నీతి విద్యకు శ
మంబు సుబుద్ధికి విత్తవృద్ధికిన్
దానము దాల్మి శక్తికిని
ధర్మనిరూఢి కదంభవృత్తియుం
బూనికతోడ సర్వగుణ
భూషణ మెన్నఁగ శీలమే సుమీ.

దైవ ప ద్ధ తి

క. కందుకమువోలె సుజనుఁడు
గ్రిందంబడి మగుడ మీఁది ♦ కి న్నెగయుసుమీ।
మందుఁడు మృత్పిండమువలెఁ
గ్రిందంబడి యడఁగియుండుఁ ♦ గృపణత్వమునన్.

చ. దొసఁగులు వచ్చువేళ గుణ
ధుర్యుల ధైర్యగుణంబు సర్వమున్
బసచెడునంచుఁ జూచెదవు
పాపపుదైవమ! యీదురాగ్రహ
వ్యసనము మానుమాను ప్రళ
యంబున వీతనిజక్రమంబులై

నసిపెడవించుకంతయును
సాగరముల్ గులపర్వతంబులున్.

వి ద్య.

గీ. విద్యయొసఁగును వినయంబు ♦ వినయమునను
బడయుఁబాత్రత, పాత్రత ♦ వలన ధనము
ధనమువలనను ధర్మంబు ♦ దానివలన
నైహికాముష్మికసుఖంబు ♦ లందు నరుఁడు.

క. ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబుఁ ♦ బొనరించును స
జ్జనులైనవారి కడఁకువ
యును వినయము నివియె తెచ్చు ♦ నుర్వీనాథా.

సత్యము—సూనృతము.

చ. నుతజలపూరితంబులగు
నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొకబావి మేలు మఱి
బావులు నూఱిటికంటె నొక్కస
త్క్రతు వది మేలు తత్క్రతు
శతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక
సూనృతవాక్యము మేలు సూడఁగన్.

క. వెలయంగ నశ్వమేధం
బులు వేయును నొక్క సత్య ♦ మును నిరుగడలం
దులనిడి తూఁపగ సత్యము
వలనన ములుసూపు గౌర ♦ వంబున పేర్మిన్.

తే. సర్వతీర్థాభిగమనంబు ♦ సర్వవేద
సమధిగమము సత్యంబుతో ♦ సరియుఁగావ
మెఱుఁగ మెల్లధర్మంబుల ♦ కెందుఁ బెద్ద
యండ్రు సత్యంబు ధర్మజ్ఞు ♦ లైన మునులు.

క. ధీరమతియుక్తిఁ జేసి వి
చారింపఁగ నిక్కువంబు ♦ సర్వజనస్వ
ర్గారోహణసోపానం
బారఁగ సత్యంబచూవె ♦ యతిరమ్యముగన్.

క. సమతయుఁ దమముఁ దితిక్షయు
నమత్సరము హ్రీయు ధృతియు ♦ ననసూయార్య
త్వములు నహింసాదాన
క్షమాత్యజనమూనృతములు ♦ సత్యముమూర్తుల్.

క. సత్యాకృతులగుగుణములు
నిత్యానుష్ఠితసమగ్ర ♦ నిర్మలయోగ
స్థిత్యభిముఖునకు సులభము
లత్యంతసుఖప్రదంబు ♦ లవి కార్యంబుల్.

చ. కుదురు సమస్తధర్మముల
కుఁ విను సర్వము యోగమోక్షస
త్ప్రదములు సత్యవాక్యములు
పాపము సత్యముకంటె నెందు లే
దు తలఁప నశ్వమేధములు
దొమ్మిదినూఱులు వెండి నూఱునై
యొదవిన నీడుగావు భర
తోత్తమ! సత్యముతోడ నారయన్.

అ నృ త దో ష ము.

ఆ. ధర్మ మెఱిఁగి వానిఁ ♦ దా నెందుగా లాభ
లోభపక్షపాత ♦ లోలబుద్ధి
సభల నెవ్వఁడేని ♦ సభ్యుఁడై పలుకువాఁ
డనృతదోషఫలము ♦ ననుభవించు.

క. తనయెఱిఁగిన యర్థంబారుఁ
డనఘా యిది యెట్లు సెప్పు ♦ మని యడిగినఁ జె
ప్పనివాఁడును సత్యము సె
ప్పనివాఁడును ఘోరనరక ♦ పంకమునఁబడున్.

ఆ. సభకువచ్చి ధర్మ ♦ సందేహ మడిగిన
నెఱిఁగిచెప్పకుండి ♦ రేని సభ్యు

లనృతదోషఫలము • నం దర్థ మొందుదు
రనిరి ధర్మవేదు • లైనమునులు.

జ్ఞా న ము.

క. జ్ఞానము మదమానంబుల
మానుచు సుజనులకు; నిచ్చు • మఱికొందఱకున్ ;
జ్ఞానికిఁ గామికి విజన
స్థానము ముక్తియునురక్తి • దా నొసఁగుఁగతిన్.

అ జ్ఞా న ము.

క. రోషము శోకము రాగ
ద్వేషము లభిమానదర్ప • వేగాలస్య
శ్లేషము లజ్ఞానమని మ
నీషిజనము సెప్పు మాన • నీయచరిత్రా.

ధ ర్మ ము.

క. చలము సిరి చలము ప్రాణము
చలమరయఁగ జీవనంబు • జవ్వనమతిచం
చలమగు సంసారమునం
దలఁపఁగ నిశ్చలనమొకటె • ధర్మముకాదే.

క. ధర్మజ్ఞులైన పురుషులు
ధర్మమునకు బాధసేయు ♦ ధర్మమునెందుం
ధర్మముగా మదిఁ దలఁపరు
ధర్మము సర్వంబునకు హి ♦ తంబుగవలయున్.

క. తనకులధర్మము విడువక
మనుటపరమధర్మమండ్రు ♦ మాన్యులు చిత్తం
బునఁ గృపగలుగుట ముఖ్యపుఁ
బని సైరణావలయు నఖిల ♦ భావములందున్.

క. ధార్మికులు సలుపునుత్తమ
కర్మముఁ జెడనాడునాస్తి ♦ కజనము వినుమా
దుర్మతుల తెఱఁగుఁగనుఁగొని
ధర్మమునెడఁ బ్రీతివదలఁ ♦ దగదు బుధునకున్.

క. శరణంబని వచ్చిన భీ
కరశత్రుని నయినఁ బ్రీతిఁ ♦ గావఁగవలయుం
గరుణాపరుల తెఱంగిది
యిరువుగ సరిగాను దీని ♦ కేధర్మంబుల్.

ఉత్తమగుణములు.

క. మనమున వేరమి దలఁపమి
యును సత్యమచిత్తుఁడగుట ♦ యును గుణములుగ్రా

కొన్ని దోషంబులు విడుచుట
యును నుత్తముఁడయిన పురుషు ♦ నుత్తమగుణముల్.

శీ ల ము.

క. ఒలసిమనోవాక్కాయం
బుల ద్రోహాభావ మఖిల ♦ భూతములయెడం
గలిమి విను శీలమది మే
లొలయించును దాన నుల్ల ♦ మాన్యముపుత్రా.

క. పరహితము సిగ్గుపాటుం
బొరయక యుండంగ నెదిరి ♦ బోధించుటయున్
నరసముదయంబు ప్రొగడెడు
చరితము శీలమున కంగ ♦ సంపద వత్సా.

తే. సత్కులంబునఁబుట్టుట ♦ సకలవేద
ములుఁ బురాణంబులును శాస్త్ర ♦ ములునుజదువు
టయును సద్గతిఁజేయఁ జా ♦ ధములుగావు
శీలసామగ్రిలేని దు ♦ శ్చేష్టితునకు.

క్ష మ.

క. క్షమగలవానికిఁ బృథ్వీ
సమునకు నిత్యంబు విజయ ♦ సంసిద్ధియగున్
క్షమియైనవానిభుజవి
క్రమముగదున్ వెలయు సర్వ ♦ కార్యక్షమమై.

ఆ. క్షమయు తాల్చియుండఁ ♦ జనదెల్లప్రొద్దుఁ దే
జంబు తాల్చియుండఁ ♦ జనదు పతికి
సంతతక్షముండు ♦ సంతతతేజుండు
నగుట దోషమందు ♦ రనఘమతులు.

క. క్షమలేని తపసితపమును
బ్రమత్తుసంపదయు ధర్మ ♦ బాహ్యప్రభురా
జ్యము భిన్నకుంభమునఁ దో
యములట్టుల యధ్రువంబు ♦ లగు నివియెల్లన్.

క. క్షమ మేలగునైన నతి
క్షమ దైన్యముఁ దెచ్చు నెనరు ♦ గర్వించినఁ గ
య్యము వొడిచి గెలిచి యరిశే
షము నెడ సదయక్షమావి ♦ శదుఁడగు టొప్పున్.

సీ. క్రోధంబు పాపంబు ♦ క్రోధంబు ననచేసి
యగుఁజువ్వె ధర్మకా ♦ మార్థహాని
గడుఁ గ్రోధి కర్జంబు ♦ గానండు క్రుద్ధుండు
గురునైన నిందించుఁ ♦ గ్రుద్ధుఁడైన
వాఁ డవధ్యులనైన ♦ వధియించు నతియాత్మ
ఘాతంబు సేయంగఁ ♦ గడఁగుఁ గ్రుద్ధుఁ
డస్మాదృశులకు ధ ♦ ర్మానుబంధులకిట్టి
క్రోధంబు దాల్చుట ♦ గుణమె చెపుమ.

ఆ. మొఱకగలమహాత్ముఁ ♦ డెఱుకయన్ జలముల
నార్చుఁ గ్రోధమను మ ♦ హానలంబుఁ

గోత్రధవర్జితుండు ♦ గుఱుకొని తేజంబుఁ
దాల్చు దేశకాల ♦ తత్త్వమెఱిఁగి.

మిత్రుఁడు.

క. మిత్త్రం బైహికములు నా
ముష్మికములు నైనభద్ర ♦ ములు దలకొలుపున్
మిత్త్రధనంబులలోనను
మిత్త్రుఁడ యెక్కుడనుమాట ♦ మెత్తురు ప్రాజ్ఞుల్.

క. ఉత్తమకులజుఁడు సుగుణా
యత్తుఁడు సస్నేహమతియు ♦ నగుమిత్త్రునకుం
జిత్తమెలర్చు తెఱంగునఁ
బాత్తుమనఁగవలయు శుభముఁ ♦ బొందవలసినన్.

చ. ధనపతితో దరిద్రునకుఁ
దత్త్వవిదుండగు వానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడు
గ్రూరునకున్ రణశూరుతోడ భీ
రునకు వరూధితోడ నవ
రూధికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెవ్విధంబునను
సఖ్యము దానొడఁగూడ నేర్చునే.

క. సమశీలవ్రతయుతులకు
సమధనవంతులకు సమసు • చారిత్రులకుం
దమలో సఖ్యమును వివా
హామున నగుఁగా కగునె రెండు • నసమానులకున్.

దు ష్కృ తి.

క. కఱవుపయిఁగఱవు ప్రేరయుచు
వెఱపుపయిన్ వెఱపుదోఁప • విడువనియిడుమం
దొఱఁగమి పైఁబురుషుఁడిడుమఁ
దొఱఁగమిఁజేడ్పడుచు నడచు • దుష్కర్మములన్.

సు కృ తి.

ఆ. ఉత్సవంబుమీఁద • నుత్సవమందుచు
సుఖముమీఁద సుఖము • సొప్పడంగఁ
బుణ్యపదముమీఁదఁ • బుణ్యపదంబున
కరుగు నరుఁడు సుకృతి • యైన నధిప.

కా పు రు షు లు.

క. పలుమఱు శపథంబులు నం
జలియును నభివాదనమును • సామ్రక్రియ భా
షలు మిథ్యావినయంబులుఁ
గలయవి దుష్టస్వభావ • కాపురుషులకున్.

దు ర్నీ తు లు.

క. తగునిది తగదని యెదలో
వగవక సాధులకుఁ బీడ • వారల కెగ్గుల్
మొగిఁజేయు దుర్నీతుల
కగు ననిమిత్తాగమంబు • లయినభయంబుల్.

అ క్రో ధ నుఁ డు.

క. అనుపమనియమాన్వితులై
యనూనదక్షిణలఁ గ్రతుస • హస్రంబులుసే
సినవారికంటె నక్రో
ధనుఁడు గరంబధికుఁడండ్రు • తత్త్వవిధిజ్ఞుల్.
క. అలిగిన నలుగక యెగ్గులు
పలికినమఱి విననియట్లు • ప్రతివచనంబుల్
వలుకక బన్నమువడి యెదఁ
దలఁపక యున్నతఁడచూవె • ధర్మజ్ఞుఁడిలన్.

దా న ము.

క. ఇచ్చునది ధనము పాత్రున
కచ్చుగ నెరువేఁడకుండు • నది యభిముఖులై
వచ్చిన యాశార్థుల వృథ
వుచ్చక సేయునది సర్వ • భూతప్రీతిన్.

ద్యూ త ము.

ఆ. కుటిలమార్గులయిన • కితవుల
తోడఁగడఁగి జూద • మాడఁజనదు
దానఁజేసి యర్థ • ధర్మవివర్జితు
లగుదు రెట్టివారు • జగములోన.

దు ర్జ నుఁ డు.

క. తనకిమ్ముగునంతకు దు
ర్జనుఁడిష్టుఁడ పోలెనుండి • సర్పముపోలెం
దనకిమ్మగుడును గఱచును
ఘనదారుణకర్మగరళ • ఘనదంష్ట్రలచేన్.

క. తనకపకారముసేసిన
జనుఁడల్పుండనుచు నమ్మి • జడమతివై చే
కొనఁజన దించుకముల్లయి
నను బాదతలముననున్న • నడవఁగనగునే.

క. ధృతిసెడి వేఁడెడువానిని
నతిథిని నభ్యాగతుని భ • యస్థుని శరణా
గతుఁ జంపుటకోడఁబడు దు
ర్మతి కిహాముంబరముఁగలదె • మదిఁబరికింపన్.

దుర్జనసంపద.

క. మదమలిన మనస్కుఁ డగుం
తుదుఁడు నృశంసుఁడనఁబరఁగు ◆ దుర్జనునకు సం
పద లెడలయ్యును నాతని
మొదలిటిసంపదలతో స ◆ మూలంబు చెడున్.

కలిమి.

క. కలిమియ చుట్టలఁ జేర్చుం
గలిమియ చెలులను ఘటించుఁ ◆ గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ
పలువురు సద్బుద్ధియనఁగఁ ◆ బరఁగంజేయున్.

సత్సంగము.

క. తిలలును నీళ్లును వస్త్రం
బులుఁబుష్పసుగంధవాస ◆ మున సౌరభముం
బాలుపెసఁగదాల్చుఁగావున
నలయక నత్సంగమమున ◆ నగుసద్గుణముల్.

సత్సేవకులు.

ఉ. తాలిమి చేర్చువారలును
ధర్మవిధిజ్ఞులు సత్యవంతులున్
లోలత లేనివారు మద

లోభనిరర్థకకోపహీనులు
స్త్రీలసమేతులుం బలుక
నేర్చుటకార్యము కాన్పు పెంపుమైఁ
జాలుటఁగల్గుభృత్యులును
సంపద సేయుదు రాత్మభర్తకున్.

ఆ ర్యు లు.

క. శారీరమానసమహో
దారుణదుఃఖములఁ జేసి ♦ తలఁకిఁగి శరీరుల్
క్రూరతర బాధఁబొందుదు
రా రెంటిని జెఱుతు రార్యు ♦ లమలినబుద్ధిన్.

లో భ ము.

క. విను లోభము నజ్ఞానం
బును సదృశఫలప్రదములు; ♦ పుట్టును లోభం
బున నజ్ఞానము గావున
జననాయక ! లోభముడుగ ♦ సౌఖ్యములొందున్.

తృ ష్ణ.

క. అది సర్వదోషములకా
స్పద మది దురితప్రకీర్ణాను ♦ బంధంబులకున్

మొదలు నిరంతరదుఃఖ
ప్రదమని మదినెఱిఁగితృష్ణ ♦ బాతురుసుమతుల్.

పుత్రప్రేమ.

ఆ. ఎల్లనెయ్యములకుఁ ♦ దల్లిదండ్రులయందు
సుతులవలనినెయ్య ♦ మతిశయంబు
ధనములెంతగలిగి ♦ నను సుతరహితుల
కెమ్మెయిని మనఃప్రి ♦ యమ్ము లేదు.

మద్యపానము.

ఆ. మొదలి పెక్కుజన్మ ♦ ములఁబుణ్యకర్మముల్
పరఁగఁజెక్కుసేసి ♦ పడయఁబడిన
యట్టియెఱుక జనుల ♦ కొక్షణమాత్రన
చెఱుచు మద్యసేవ ♦ సేయనగునె ?

సంఘబలము.

తే. బలముగలవానిఁ బలువురు ♦ బలవిహీను
లొక్కటైకూడి నిర్జింతు ♦ రుత్సహించి
మధువుఁగొనసుత్సహించిన ♦ మనుజుఁబట్టి
కుట్టినిర్జించుమధుకర ♦ కులమునట్లు.

కీ ర్తి.

౧. కీర్తిలేని వాని • కిని జీవనంబు ని
రర్థకంబు సూవె • యవని మీఁద
నిత్యమయిన ధనము • నిర్మలకీర్తియ
యట్టి కీర్తివడయు • టద్రశమం బె?

౨. ఇలఁ గీర్తి యెంతకాలము
గలిగి ప్రవర్తిల్లునంత • కాలంబును ని
త్యులకారె కీర్తిగల పు
ణ్యులు; కీర్తివిహీనుఁ డొందు • నుం బాఖ్యాండే?

అ పా త్ర దా న ము.

౧. పునుకఁ గుక్కతిత్తిఁ • బోసినపాలు నీ
కృధికనిందఁ బొరయు • నట్లు, దుష్ట
మై యపాత్రవిషయ• మగునీఁగి వృధవోవు,
నిచ్చుచోటఁ బాత్ర • మెఱుఁగవలయు.

ప్ర జ్ఞ.

౨. ప్రజ్ఞయ ప్రతిష్ఠ, లాభము
ప్రజ్ఞయు, నాకంబనంగఁ • బ్రజ్ఞయచువ్వో,
ప్రజ్ఞయ కైవల్యంబును
ప్రజ్ఞాసాధ్యములుగాని • పనులుంగలవే.

కామము.

క. శోకశ్రమతృష్ణలకున్
నీకలిమియమూలమగుట • నీకగపడువాఁ
డేకర్తవ్యముగానం
డోకామము! నిన్నుఁదొలఁగి • యుండెదసుఖినై.

క. నీవాసపఱుపధనములు
గావించెదఁబో వినాశ • కములనుడుపఁగా
నీవశమె కాన నీచెడు
పేవగపుండేదు పెనుప • దే దైన్యంబున్.

చ. సులభమొ దుర్లభంబో యని
చూడనెఱుంగవు గన్నదానిపై
నలముదు కామమా! యిడుమ
లందఁగఁజేయుదు నిండుటేమిటం
గలుగదు నీకు, నీతెఱఁగ
గాధరసాతలభంగి, నీవు స
స్పలమునఁ బోకయుండినను
బుచ్చెద బచ్చెనరూపుపోకులన్.

తే. ధనముచేటున విసివిన • మనము నిన్ను
నీడవిడిచెనో కామము! • యేనుశాంతి
దాంతిసత్యక్షమాభూత • దయలఁజెంది
నాఁడ, లోభాదులొందవు • నన్ను నింక.

తే. కామసుఖదివ్యసుఖములు ♦ కాంతుఁ డొఱఁగు
మేలిషోడశాంశంబునఁ ♦ బోలలేవు,
గాన కామమ! నినుశత్రు ♦ కరణిఁ జంపి
బ్రహ్మపురమున నుండెద ♦ రాజువోలె.

కీ డు మే ళ్ళు.

క. చనినఁ జను నున్న నుండు
న్మనుజుఁడొకటిసేయఁ జేయు ♦ నరనాయక! తో
డనతగిలి నీడవ్రోలెను
వినుచేసినకీడుమేలు ♦ విడువవువానిన్.

సు ఖ దుః ఖ ము లు.

క. సమయంబైనను గుసుమఫ
లములెట్టుఁబొడచుఁ దరువు ♦ లం దఱిలోఁ గ
ర్మములం బొడమున్ సుఖదుః
ఖము లట్టుల, నిష్ప్రయత్న ♦ కలితోద్భాతిన్.

ఆ. బ్రదుకు చేటు పొగడు ♦ వడుట దూఱొందుట
యీఁగి వేఁడుకొనుట ♦ యిట్లు మఱియుఁ
గలుగు సౌఖ్య దుఃఖ ♦ ములు వచ్చునెడనెడ
వాని కింత యేల ♦ వగవ నధిప!

తే. సుమతులు గ్రహింప రెండు వా ♦ క్యములలోన
నిర్వచించెద సుఖదుఃఖ ♦ నియమములను
సర్వమాత్మవశంబులు ♦ సౌఖ్యదములు,
పరవశములన్నియును దుఃఖ ♦ భాజనములు.

ఆర్యమార్గము.

క. తెలిసికొనఁబడయ రారు లా
ర్యుల పోయెడి తెరువులరసి ♦ యును, జదలం బ
క్షులు, నీళ్ళలోన మీనం
బులు వోయెడుత్రోవ లెఱుఁగఁ ♦ బోలునె యధిపా!

క. వినను గాథనిరూపణ
మానసుఁడై యార్యజనుల ♦ మహితవచనముల్
వీనులనినుచుచు ధర్మము
లైనవి సేయంగఁ దప్ప ♦ కగుఁ దత్ఫలముల్.

అధికమతులు—అల్పబుద్ధులు.

ఆ. కార్యగతుల తెఱఁగు ♦ కలరూపు సెప్పిన
నధికమతులుదాని ♦ నాదరింతు
రల్పకార్యబుద్ధు ♦ లగువారలకు నది
విరసకారణంబు ♦ విషముపోలె.

స ప్త వ్య స న ము లు.

తే. వెలఁది జూదంబు పానంబు ♦ వేఁట పలుకు
ప్రల్లదంబును దండంబుఁ ♦ బరుసఁదనము
సొమ్ము నిష్ప్రయోజనముగ ♦ వమ్ముసేఁత
యనెడుస ప్తవ్యసనములఁ ♦ జనదు తగుల.

కృ త ఘ్న త.

చ. ఒకరునిచేతిప్రోపును ద
దున్నతిప్రాపునుగాంచి యెల్లవెం
టకునుగొఱంతలేక పొగ
డందగు సంపదనొంది యట్టిదా
తకుఁ దుదిఁగీడుసేసినకృ
తఘ్నుని పీనుఁగునైన రోఁతపు
ట్టక కబళింపఁ గుక్కలు ను
డంబడునే ? కురువంశవర్ధనా !

కా ర్య సి ద్ధి.

ఆ. కమియఁ బండకుండఁ ♦ గాయఁగోసినఁ జవి
చెలికాదు విత్తు ♦ చేటుఁ గలుగుఁ
బక్వమగుదుఁగోయ ♦ ఫలమిచ్చుఁ జెడదు బీ
జంబు కార్యసిద్ధి ♦ చందమిట్లు.

తే. మాలకరిపుష్పములు గోయు ♦ మాడ్కిఁ, దేఁటి
పువ్వు దేనియఁ గ్రోలెడు ♦ పోల్కి, నెదురు
గందకుండఁగఁ గొనునది ♦ కార్యఫలము
బొగ్గులకుఁ బోలె మొదలంటఁ ♦ బొడువఁ జనదు.

అ స హ న ము.

క. పరులధనమునకు విద్యా
పరిణతికిం దేజమునకు ♦ బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడు న
న్నరుఁడు దెవులు లేని వేద ♦ నం బడు నధిపా!

ప లు కుఁ బ డి.

క. మనమునకుఁ బ్రియంబును హిత
మును బథ్యముఁ దథ్యమును న ♦ మోఘము మధురం
బును బరిమితమును నగుపలు
కొనరఁగ బలుకునది ధర్మ ♦ యుతముగ సభలన్.

క. చెలిమియుఁ బగయును దెలివియుఁ
గలకయు ధర్మంబుఁ బాప ♦ గతియును బెంపుం
దులువతనంబును వచ్చును
బలుకుఁబడిన, కాన పొసఁగఁ ♦ బలుకఁగవలయున్.

క. తనువున విఱిఁగినయలుఁగుల
ననువునఁ బుచ్చంగవచ్చు ♦ నతినిష్ఠురతన్

మనమున నాటిన మాటలు
విను మెన్నియుపాయములను • వెడలునెయధిపా!

నీ తి.

౮. నీతి లేనివాని • నిందింత్రు లోకులు
లేదు నీఁగి లాఁతి • లేకయున్నఁ
గాన మానవుండు • పూనిక నయవిద్య
గడన సేయు మొదలఁ • గడఁగవలయు.

౯. నీతిపథంబునన్ బ్రదుక
నేర్చుట యుత్తమభంగి, శౌర్యసం
జాతము లైకరంబలరు
సంపదలొందుట మధ్యవృత్తి, య
న్నీతము లైన భారవహ
జీవనముల్ దలంపఁ గనిష్ఠముల్,
నీతికిబాహ్యులైనధర
ణీవర మెత్తురె వారినుత్తముల్.

రూ ప ము.

౧ స్వరమె రూపంబు పరభృత • వర్గమునకుఁ
గ్రొత్తడితనంబె రూపంబు • కోమలులకు

విద్యయే రూపము కురూప ♦ వితతికెల్ల
శాంతియే రూప మెప్పుడు ♦ సంయములకు

బాంధవులు.

గీ. ఆర్గురే బాంధవులు లోక ♦ మందు నాకు
సత్యమే తల్లి, జ్ఞానమే ♦ జన్మదాత,
ధర్మమే తోడఁబుట్టువు ♦ దయయె హితుఁడు,
శాంతియే ధర్మచారిణి క్షమయె కొడుకు.

ఉపకృతి—అపకృతి.

గీ. పలికెద శతాధికగ్రంథ ♦ భావమెల్లఁ
దేటతెల్లంబుగా నొక్క ♦ మాటలోనె
పుడమిని బరోపకృతిసేఁత ♦ పుణ్యమునకె
పరుల కపకృతిసేఁత పా ♦ పంబుకొఱకె.

ఏకమత్యము.

చ. కరితురగాదిఘట్టనయు
గాలియు నోంపదె యొంటియున్న యు
త్తరువు ననేకభూరుహవి
తానము గుంపయి పెర్చి శాఖలం

బారయునె? యన్నదమ్ములును
బొందిన నేరి కసాధ్యు లట్లుగా
కౌరవయి నిల్చినం గెలని
కెల్లిదమై పతివోదు రెంతయున్.

స్వా ర్థ త్యా గు లు.

క. కారణములేకయును నుప
కారపరత్వమున నెరుల • కార్యంబులకున్
వారని యలజడిఁబడియెదు
వారలచూ యేదుగడయు • వారికి నధిపా.

స త్ప్ర వ ర్త న ము.

క. జనులకు నొడఁబాటగు విధ
మున నడచుచు లోకనింద్య • ములనుడుగుచు మీా
రిన యొకనికలిమికులుకక
మనుజులతోఁ బొందిపొసఁగి • మనుటొప్పునృపా.

తే. తగినవేషంబు దనుఁదాన • పొగడుకొనమి
నొచ్చియును గీడు వలుకమి • యిచ్చవగవ
కునికిఁ దన కెంత నడవక • యున్నఁబథముఁ
దప్పకుండుట నడవడి • కొప్పునేయు.

సజ్జనుఁడు.

క. తను లోకము గొనియాడఁగ
విని యుబ్బఁడు సజ్జనుండు ♦ వెండియుఁ గడు మే
లొనరించుఁ గీడొకించుక
యును దనదెసఁ దోఁపనీక ♦ యుడుగుచువచ్చున్.

ఉత్తముఁడు.

క. పురుషుండు రెండు దెఱఁగుల
ధర నుత్తముఁడనఁగఁబరఁగుఁ ♦ దానెయ్యెడలం
బరుషములు వలుకకునికిన్
దురితంబులు వైరయుపనులు ♦ దొఱఁగుటకతన్.

పుణ్యపురుషులు.

తే. చెల్లియుండియు సైరణ ♦ సేయునతఁడుఁ
బేదవడియును నర్థికిఁ ♦ బ్రియముతోడఁ
దనకుఁగలభంగినిచ్చు న ♦ తండుఁ బుణ్య
పురుషులని చెప్పి రార్యులు ♦ బుధవరేణ్య.

వగపు.

క. వగ బలముదఱుఁగు రూపఱు
వగచిన మతిదప్పుఁ గొవ్వులు ♦ వచ్చుం దూరన్

వగచినలంగినఁ బ్రియమగుఁ
బగతుఱకును, వగచుటుడుగు ♦ పార్థివముఖ్యా.

ప గ.

౧. పగయుకలిగెనేని ♦ పామున్నయింటిలో
నున్నయట్లకాక ♦ యూఱడిల్లి
యుండునెట్లు చిత్త ♦ మొకమాఱుఁగావున
నలవదధికదీర్ఘ ♦ వైరవృత్తి.

౨. పగయడఁగించుటెంతయు శు
భం బదియెన్నయడంగునే పగం
బగవగగొన్నమార్కొనక
పల్కకయుండఁగవచ్చునేకదం
దెగ మొదలెత్తి పోవఁ బగ
దీర్పఁగవచ్చిన గార్యమొందు నే
మిగతిఁ దలంచినం బగకు
మేలిమి లేదు ధ్రువంబు కేశవా!

సే వా ధ ర్మ ము లు.

౧. ఎఱిఁగెడువారికైనను
గఱపకతక్కురుచిత్రప్ర ♦ కారము శుభముం
గొఱలుహితులట్లగుట నం
దఱకును జెప్పంగవలయుఁ ♦ దగియెడుబుద్ధుల్.

క. తగఁజొచ్చి తనకు నర్హం
బగునెడఁ గూర్చుండి రూప • మవికృతవేషం
బుగ సమయమెఱిఁగి కొలిచిన
జగతీవల్లభున కతఁడు • సమ్మాన్యుఁడగున్.

క. నరనాథుఁగొలిచి యడపడఁ
దిరిగితి నాకేమియనుచుఁ • దేఁకువలేమిన్
మరియాదదప్ప మెలఁగినఁ
బురుషార్థంబునకు హాని • పుట్టకయున్నే.

ఉ. రాజగృహంబుకంటె నభి
రామముగా నిలుగట్టఁగూడ దే
యోజ నృపాలుఁడాకృతికి
నొప్పగు వేషములాచరించు నే
యోజవిహారముల్ సలుప
నుల్లమునంగదు వేడ్కసేయు నే
యోజవిదగ్ధుఁడై పలుకు
నొద్దులకుందగు నట్లుసేయఁగన్.

క. పుత్రులు పౌత్రులు భ్రాతలు
మిత్రు లనరు రాజులాజ్ఞ • మిగిలిన చోటన్
శత్రులకాఁ దమయలుకకుఁ
బాత్రము సేయుదురు నిజవి • భస్థితిపొంటన్.

క. చనువాని చేయు కార్యం
బునకడ్డముసొచ్చి నేరు • పున మెలఁగుచుఁదా

నను బయిఁబూసికొనుటఁ దన
మును మొలఁగిన మొలకువకును ♦ ముప్పగుఁ బదపన్.

౬. రాజు నొద్దఁబలువు ♦ రకు సంకటముగాఁగఁ
దిరుగుపనుల కెంత ♦ తేజమయిన
వానిబుద్ధిగలుగు ♦ వారొల్ల రదిమీఁదఁ
జేటుఁ దెచ్చుపెట్లు ♦ సిద్ధమగుట.

౭. ఊరకయుండక పలువుర
తో రవమొసఁగంగఁబలుకఁ ♦ దొడరుపక మదిం
జేరువఁగలనాగరికులుఁ
దారుఁగలసి పలుకవలయు ♦ ధరణీశుకడన్.

౮. వేటొక తెఱఁగున నొరులకు
మాటాడకయునికి లెస్స ♦ మనుజేంద్రుకడం
దీటమిగలచోటులఁ దా
మీటికడఁగివచ్చిపంపు ♦ మెయికొనవలయున్.

౯. ధరణిపుచక్కఁగ్గట్టెదురు
దక్కి పిఱుందునుగానియట్లుగా
నిరుగెలనం దగంగొలిచి
యేమనునో యెటనూచునొక్కొ యె
వ్వరిదెస నెవ్వ డేతలఁపు
వచ్చునొ యీతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునన
చేర్చుచునుండుట నీతి కొల్వునన్.

క. నగళులలోపలిమాటలు
దగునే వెలినుగ్గడింపఁ • దన కేర్పడ నెం
దుగడంబుట్టినఁ బతి విన
నగుపనిచెప్పెడిదిగాక • యాతనితోడన్.

క. అంతిపురముచుట్టెఱికం
బెంతయుఁ గీడంతకంటె • నెగ్గుతదీయా
పాంతచరకుబ్జవామన
కాంతాదులతోడిపొందు • కలిమి భటునకున్.

ఆ. ఉత్తమాసనములు • నుత్కృష్టవాహనం
బులును గరుణఁదమకు • భూమిపాలుఁ
డీక తారయెక్క • నంతటిమన్నన
గలుగువారికైనఁ • గార్యమగునె?

క. మన్ననకుబ్బక యువమతి
దన్నొందిన స్రుక్కఁబడక • ధరణీశుకడన్
మున్నున్నయట్లమెలఁగిన
యన్నరునకు శుభములొదవు • నాపద లడఁగున్.

క. జనపతి యెవ్వారినైనను
మనుపఁ జెఱుపఁబూనియునికి • మదిఁదెలియనెఱిం
గెనయేనిఁ దాను వెలిపు
చ్చునె మునుమున్నెట్టిపాల • నుండును దానిన్.

ఉ. ఎండకు వానకోర్చి తన
యిల్లు ప్రవాసపుంజోటునాక యా
కొండునలంగుదున్ నిదుర
కుందఱిదప్పుడు దప్పివుట్టి నెఁ
క్కండన యెట్లొకోయనక
కార్యము ముట్టిన చోట నేలినా
తం డొకఁ చాయనూపినను
దత్పరతం బనిసేయుటొప్పగున్.

క. తానెంతయాప్తుఁడైన మ
హీనాయకుసొమ్ము పాము • నెమ్ములుగా లో
నూనినభయమునఁ బోరయక
మానినఁగా కేలగలుగు • మానము బ్రదుకున్.

ఆ. ఆవులింత తుమ్ము • హాసంబు నిష్ఠీవ
నంబు గుప్తవర్త • నములుగాఁగఁ
జలుపవలయు నృపతి • గొలువున్న యెడల బా
హిరములైనఁ గెలసి • కెగ్గులగుఁ.

క. వైరులదూతలు నెరవగు
వారు నిరాకృతులుఁ బాప • వర్తులుఁ దమకుం
జేరువగా వర్తించుట
నేరమి తుదిఁబోయి చేటు • నిందయు వచ్చున్.

ఆ. వసుమతీశుపాల • వర్తించునేనుంగు
తోడనైన దోమ • తోడనైన

తనికి విశిష్టవృత్తి దిగఁ
ద్రావి యసాధువసంగనుండు శౌ
చనియతిలేక మృత్యుభయ
సంగతినాతఁడు మానుషుండగున్.

ప్ర శ్న.

క. నావిని యతఁడాతనితో
జీవన్మృతుఁడెట్టివాఁడు ♦ సెప్పుమనుటయున్.

ఉ త్త ర ము.

దేవాతిథిపితృభృత్యాజ
నావళులకునిడక కుడుచు ♦ నతఁడనిచెప్పెన్.

ప్ర శ్న.

చ. విను మగుడంగ వాఁడుప్పృథి
వీపతిఁజూచి ధరిత్రికంటె ద్రవేఁ
కనయగుదాని నాకసము
కంటెఁ గడుంబొడవైనదాని గా
డ్పునకును నెక్కుడై జవము
బొంపిరివోయెడుదానిఁ బూరికం
టెను దఱచైనదానిని ఘ
టింపఁగఁజెప్పుము నాకు నావుడున్.

ఉ త్త ర ము.

ఆ. తల్లి ద్రవేఁగుసన్వ్రే ♦ ధరణికంటెను నాక
సంబుకంటెఁ బొడవు ♦ జనకుఁడరయ

గాడ్పుకంటెను మనసు ♦ గడుశీఘ్రగతి తృణో
త్కరముకంటెఁ జింత ♦ గరముతఱచు.

ప్రశ్న.

తే. మొనసినిద్రించియును గన్ను ♦ మూయదెద్ది
పుట్టియునుజేతనత్వంబుఁ ♦ బొరయదెద్ది
యరయరూపుగల్గియు హృద ♦ యంబులేని
దెద్ది, వేగంబుకతమున ♦ నెద్దిపెలుచు.

ఉత్తరము.

తే. అదినఁ గన్నుమూయదుసుప్త ♦ మయ్యుమీను,
పుట్టియును గ్రుడ్డు చేతనం ♦ బొరయకుండు,
హృదయరహితంబురారూప ♦ మేఱు రయము
కతన వర్తించు, ననిచెప్పఁ ♦ గొరవుండు.

ప్రశ్న.

క. ఎయ్యది ధర్మమునకుఁ గుదు
రెయ్యది యాశ్రయముగీర్తి ♦ కిమ్మగు మార్గం
బెయ్యది సురలోకమునకు
నెయ్యది సుఖములకు నిక్క ♦ యేర్పడఁజెపుమా.

ఉత్తరము.

క. అమరంగ దాక్షిణ్యము ధ
ర్మమునకుఁ గుదురండ్రు, కీర్తి ♦ మహిమనెలవుదా
నము, సత్యము సురపురిమా
ర్గము శీలముసంశ్రయము సు ♦ ఖంబులకెల్లన్.

ఉత్తరము

తే. సర్వజనసమ్మతుండగు ♦ గర్వముడిగి
క్రోధమడఁచి శోకమునకుఁ ♦ గొలువుగాఁడు
వినవె యర్థాద్యుఁడగులోభ ♦ మొనరవిడిచి
తృష్ణవర్జించి సౌఖ్యంబు ♦ తెరువుఁగాంచు.

ప్ర శ్న.

వ. పురుషశబ్దవాచ్యుండెట్టివాఁడు ? సర్వధనియగు వాఁ డెవ్వఁడు ?

ఉ త్త ర ము.

క. దివిముట్టి ధరణియంతట
నివిడి మెఱయుచుండు నెవ్వ ♦ ని యశోరమ య
ట్టివిశిష్టచరిత్రుఁడు య
క్షవరా ! పురుషుండునాఁబ ♦ శాశ్వతనొందుణ్.

ఆ. ప్రియము నప్రియంబుఁ ♦ బెల్లగుసౌఖ్యదుః
ఖములు భూతభావి ♦ కార్యములును
నెవ్వనికిసమంబు ♦ లివి సర్వధనియనఁ
బరఁగుఁజువ్వె యట్టి ♦ భవ్యుఁడనఘ.

ప్ర థ మ భా గము.

సమాప్తము.